క్లుప్తంగా

బాలికల మదర్సా ప్రారంభం



మైలవరం: బాలికలు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని జడ్జి షేక్ షిరీన్ పేర్కొన్నారు. మైలవరం ఖాజాపేటలో జామియాతు రాబియా అబ్దుల్ ఖాదర్ బాలికల మదర్సాను గురువారం ప్రారంభించారు. బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కుటుంబ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. విద్యతోనే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ అబ్దుల్లా ఉనీసా, ఇమామ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలని వినతి

ఇబ్రహీంపట్నం: కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఎన్టీటీపీఎస్‌లోని వివిధ యూనియన్‌ల నాయకులు గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వివరించాలని కోరారు. గత 20 ఏళ్లుగా సంస్థను నమ్ముకుని చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో కూడా అన్ని వ్యవస్థలు మూతపడినా మేము మాత్రం విధులు నిర్వహించామని గుర్తుచేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ వాహెద్, షేక్ జానీషరీఫ్, మందా నాగమల్లేశ్వరరావు, ఉష, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి

ఊటుకూరు(గంపలగూడెం): మండలంలోని ఊటుకూరులో వాసవి, వనిత, కన్యక క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వసంత పంచమి ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహానికి పూల మాల వేసి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆయాక్లబ్‌ల అధ్యక్షులు నెరేళ్ల శేషగిరిరావు, మైలవరపు శ్రీరమ్య, నెరేళ్ళ రోశయ్య, ప్రతినిధులు కె.నాగేంద్రరావు, వి.బాబ్జి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ

దుందిరాలపాడు (గంపలగూడెం): దుందిరాలపాడు పంచాయతీ పరిధిలోని మూడు ప్రభుత్వ పాఠశాలలో 170 మంది విద్యార్థులకు దాత కాపా సుధాకర్ సౌజన్యంతో రూ.20 వేలు విలువైన స్టీల్ వాటర్ బాటిళ్లను గురువారం పంపిణీ చేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాల (హెచ్‌డబ్ల్యూ), మల్లెంపాడు ఎలిమెంటరీ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆయా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో దాత సుధాకర్ స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. అయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెంచీల బహూకరణ

ముసునూరు: పాఠశాల అభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమని చింతలవల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భాస్కరరావు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా సింజెంటా మొక్కజొన్న విత్తన కంపెనీ జెడ్పీఎం రఘునాథరెడ్డి, ఆర్గనైజర్ పెదర్ల రాంబాబు ఆధ్వర్యంలో రూ.1,27,500 కంపెనీ నిధులతో 15 బెంచీలను బహూకరించారు. పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో బెంచీలు హెచ్‌ఎంకు అందజేశారు. 45 మంది విద్యార్థులకు ఆట్టలు, బూట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కంపెనీ క్వాలిటీ మేనేజర్ సత్యనారాయణ, ఏపీఎం పాటిల్, ఎస్వీ ప్రసాద్, పి.చంద్రశేఖర్, ఉపాధ్యాయులు షాలిని, సిబ్బంది జోజి, వెంకటేష్, స్థానిక పెద్దలు గాంధీ, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మైలవరం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణి స్వామి తెలిపారు. మైలవరంలోని ఎస్ఎస్‌పీ క్వార్టర్స్ ప్రాంగణంలో గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎస్ఎస్‌పీ డీఈ భావ్ సింగ్‌తో కలిసి గురువారం మొక్కలు నాటారు. మైలవరం సర్పంచ్ మంజుభార్గవి, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుపతిరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ సుభాని, ఇస్లావత్ స్వామి, డేనియల్, ఎస్ఎస్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పథకం ప్రజలకు చేర్చాలి

ముసునూరు: జగనన్న ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలందరికీ చేర్చాలని మండల సచివాలయాల కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యుడు వరికూటి ప్రతాప్ సూచించారు. మండలంలోని గుళ్లపూడి చెక్కపల్లి గ్రామాల్లో గురువారం వైస్ ఎంపీపీ కె.రాజానాయన అధ్యక్షతన గ్రామ సచివాలయ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులందరికీ చేరేలా నిరంతర కృషి చేయాలన్నారు. దీనికోసం అర్హులైన లబ్ధిదారుల సర్వేల ద్వారా, పథకాలను వారికి అందించి, పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు పద్మజా రాంబాబు, పద్మజా దేవేంద్ర, మండల పార్టీ సభ్యుడు వేమూరి సురేష్, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకృష్ణ, నాగరాజు, నేతలు రాధాకృష్ణ, గ్రామ సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

- మూడు నియోజకవర్గాల్లో ఘనంగా రిపబ్లిక్ డే
- జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

తిరువూరు, నూజివీడు, మైలవరం నియోజకవర్గాల పరిధిలో రిపబ్లిక్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



నూజివీడులో రిపబ్లిక్ వేడుకల్లో 15వ అదనపు జిల్లా జడ్జి నాగశైలజ



నూజివీడులో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



తిరువూరు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద..



మైలవరం తహసీల్దారు కార్యాలయం వద్ద వేడుకల్లో..



గంగినేని జెడ్పీ హైస్కూల్లో..



ఎ.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో..



కంభంపాడు హైస్కూలులో..



ఇబ్రహీంపట్నంలో ప్రశంసా పత్రాలు స్వీకరించిన ప్రతిభావంతులు



ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద వేడుకల్లో..

తిరువూరు: తిరువూరు మండలంలో గురువారం నిర్వహించారు. తిరువూరు నియోజకవర్గ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. నగర పంచాయతీ చైర్‌పర్సన గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, ఎంపీపీ గద్దల భారతి, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు రేగళ్ళ మోహనరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం వద్ద..

రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ప్రసన్న లక్ష్మి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సురేష్‌బాబు, మండల పరిషత్‌లో ఎంపీడీవో నాగేశ్వరరావు, నగరపంచాయతీలో కమిషనర్ బాలకృష్ణ, ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారిణి లక్ష్మి, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ సుశీలరావు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ పద్మావతి, ఆర్టీసీ డిపోలో డీఎం వేణు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం గురవయ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మండలంలోని మునుకుళ్ల, పెద్దవరం, వావిలాల, మల్లేల, ఆంజనేయపురం, చౌటపల్లి, కోకిలంపాడు, రోలుపడి సచివాలయాల్లో రిపబ్లిక్ దినోత్సవ జరిగిన కార్యక్రమాల్లో పంచాయతీ సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జి.కొండూరు: మండల పరిధిలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. జి.కొండూరు జెడ్పీ హైస్కూల్లో ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ జాతీయ జెండాను ఎగరవేయగా, గంగినేని జిల్లా పరిషత్ హైస్కూల్లో జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, సర్పంచ్ పిల్లి రామారావు చేతులమీదుగా జాతీయ జెండాను ఎగరవేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించారు. తెల్లదేవరపాడు సర్పంచ్ ఉమ్మడి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పిల్లి ప్రసాద్, హెచ్‌ఎంలు రాజశేఖర్, రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ విష్ణు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం సత్యం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అంకరాజు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివిజ, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేజీబీవీ పాఠశాలలో, కంభంపాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ, నెహ్రూ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు నరెడ్ల వీరారెడ్డి, ఎంపీపీ కలసాని నాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, మాజీ జెడ్పీటీసీ పాలం ఆంజనేయులు, కాలసాని చెన్నారావు పలువురు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి వైఎస్సార్ సీపీ కార్యాలయాల్లో పీఏసీఎస్ చైర్మన్ మునగాల శివారెడ్డి, గుంజా శ్రీనివాస్ జెండాలు ఆవిష్కరించారు. కార్పొరేషన్‌ల డైరెక్టర్లు పోలగంగు రాణి, పోరంకి పద్మావతి పాల్గొన్నారు. రింగ్‌సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు జెండా వందనం చేశారు. ఎంపీపీ కార్యాలయంలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 15 మందికి ఎంపీపీ పాలడుగు జోత్స్న, ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఎన్టీటీపీఎస్‌లో చీఫ్ ఇంజినీర్ అశోక్ కుమార్‌రెడ్డి, ఏపీ జెన్‌కో శిక్షణ కేంద్రంలో సీఈ నాగభూషణరావు జెండా ఆవిష్కరించి రిపబ్లిక్‌డే సందేశం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘం ఆధ్వర్యంలో 75 మీటర్ల జాతీయజెండా ప్రదర్శించారు. నిమ్రా కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ నారాయణ మూర్తి జెండా ఎగురవేశారు. ఆర్కే కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య, కేతనకొండ ఎంపీపీ పాఠశాలలో సర్పంచి నళినీ ఆశాలత జెండా ఆవిష్కరించారు.

గంపలగూడెం: మండలంలోని పలు గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ జి.శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కే శామ్యూల్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ రీ సర్వే ప్రత్యేక డెప్యూటీ తహసీల్దార్ రాజకుమార్, ఎంఆర్‌సీ, కేజీబీవీలలో ఎంఈఓ సోమశేఖర్‌నాయక్, గాంధీ సెంటర్ వద్ద ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్.సత్యబాబు, హైస్కూలు హెచ్‌ఎం ఎస్.జమలయ్య, పెద్ద కొమిర మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఆర్.శైలజ, జెండాను ఆవిష్కరణ చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామ సచివాలయాలవద్ద రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ ఎస్ వెంకటరమణ జాతీయ జెండా ఎగురవేశారు. జెడ్పీటీసీ సభ్యుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, కేడీసీసీబీ డైరెక్టర్ రాణి, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, ఎంఈఓ చదల రామకృష్ణ, ఈఓపీఆర్డీ ఝాన్సీరాణి, అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డెప్యూటీ తహసీల్దార్ మోతియ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పరిమి కిషోర్ జాతీయ జెండా ఎగురవేశారు.

చాట్రాయి: మండలంలో గణతంత్ర దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ మురళీమోహన రావు జాతీయ జెండాను ఎగువవేశారు. ఎంపీపీ లంకా నిర్మల, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వనాథరావు, చాట్రాయి విద్యుత్ సబ్‌స్టేషన్లో ఏఈ సంజయ్, ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పోలవరంలో పీఏసీఎస్ చైర్మన్ చెలికాని బాబ్జీ జెండా ఎగురవేయగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట ఏపీ కోఆపరేటివ్ యూనియన్ కార్యాలయంలో ఆ శాఖ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముసునూరు: మండలంలో పలు గ్రామాల్లోని సచివాలయాలు, కార్యాలయాలు, పాఠశాలల్లో, అధికారులు, ప్రజా ప్రతి నిధులు, పార్టీల నేతలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జి.రాణి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ వరికూటి ప్రతాప్, ఎంపీపీ ఆర్ కృష్ణకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వైస్ ఎంపీపీలు రాజానాయన, పి.గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నాగ వల్లేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొని జాతీయ నేతలకు నివాళులర్పించారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ దాసరి సుధ, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ ఎం.కుటుంబరావు, హైస్కూలులో హెచ్.ఎం శ్రీనివాస్, వ్యవసాయ శాఖాధికారి సీహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సొసైటీలు, రైతు భరోసా కేంద్రాల వద్ద ఆయా అధ్యక్షులు, ముసునూరు, రమణక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ప్రతాప్, కరీముల్లా జాతీయ పతాకాలను ఎగురవేశారు. కొర్లగుంట, ముసునూరు, రమణక్కపేట, గోగులంపాడు, గోపవరం, వలసపల్లి, కాట్రేనిపాడు, వ్యవసాయ సొసైటీల వద్ద అధ్యక్షులు మానికల శ్రీనివాసరావు, నామముల లక్ష్మయ్య, నాగళ్ళ వెంకటేశ్వరరావు, కోటగిరి గోపాలకృష్ణ, దేవినేని సుబ్రహ్మణ్యం, యనమదల రాజా వరప్రసాద్, గ్రామ సచివాలయాల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్ల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఆగిరిపల్లి: మండలంలో పలు గ్రామాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ షేక్ అబ్దుల్ సలాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎంపీటీసీ సభ్యులు షేక్ షంసూన్, సాదం గోపీనాథ్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ పవన్‌కుమార్, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ ఎస్.చంటిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ఎంవీఎన్, వైవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ యోహాను జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆగిరిపల్లి వేదశాస్త్ర పాఠశాలలో పాఠశాల కార్యదర్శి సూరి శర్మ, ఆగిరిపల్లి, ఈదర, అడవినెక్కలం, సూరవరం జెడ్పీ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రెడ్డిగూడెం: మండలంలోని వాడ వాడలా రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో పాల్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శంకరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ డి.అనంద్‌కుమార్, అయా గ్రామాల సచివాలయాల్లో కార్యదర్శులు, పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు గ్రంథాలయం వద్ద స్థలదాత కంభంపాటి సత్యనారాయణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, సర్పంచ్ మల్లాది రాణి, రెడ్డిగూడెం-3 ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వర ప్రసాద్‌రెడ్డి, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో ఈ క్రష్ యూత్ పార్లమెంట్

నూజివీడు: స్థానిక ట్రిపుల్ ఐటీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం విద్యార్థులతో ఈ క్రష్ యూత్ పార్లమెంట్‌ను నిర్వహించారు. దీనిలో పీయూసీ ద్వితీయ సంవత్సరం నుంచి ఇంజినీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ క్రష్ కన్వీనర్ ఎం.కాత్యాయని మాట్లాడుతూ నేటి యువత రాజకీయాలపై ఆసక్తిని కనబరిచి దేశాన్ని నడిపే నాయకులుగా ఎదగాలన్నారు. ఇంగ్లిష్ హెచ్‌వోడీ దుర్గాభవాని, ఫ్యాకల్టీలు షేక్ సలీంబాబు, భానోవినోలియా, కార్తీక్, శరత్‌బాబు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్‌రషీద్ ఎగురవేశారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీలో...

నూజివీడు ట్రిపుల్‌ఐటీలో ఛాన్సలర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఏవో ప్రదీప్ కుమార్, ఆచార్య గోపాలరాజు, ఆచార్య మోహన్‌రావు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో భాగంగా డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఈ అశోక్‌కుమార్ గౌడ్, సీఐ కార్యాలయంలో సీఐ ఆర్ అంకబాబు, పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ ఎంవీవీఎస్‌ఎన్‌మూర్తి, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తలారి రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుందరి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ డీవీఎస్ యల్లారావు, పీజీ కేంద్రంలో ప్రిన్సిపాల్ ఆచార్య వెంకట రాము, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రత్తిపాటి విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో, ఆయా పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్ జాతీయజెండాను ఎగురవేశారు.

మైలవరం: మైలవరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక తసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి జెండా ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జడ్జి షేక్ షిరీన్ జాతీయ జండా ఆవిష్కరించారు. ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి జండా ఆవిష్కరించారు.

మైలవరం: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని జడ్జి షేక్ షిరీన్ తెలిపారు. మైలవరం ఖాజీపేటలోని రాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర మదరసాలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్జి షేక్ షిరీన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం రూపొందించారన్నారు.

రామవరప్పాడు: కొత్తూరు తాడేపల్లిలోని ఎపీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కమలాకరరావు, గ్రామ సర్పంచ్ ఉయ్యూరు వేణుగోపాలరావు తదితరులు ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో క్యాడెట్లు పెరేడ్ నిర్వహించారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్ఎంసీ చైర్మన్ బాజీ పాల్గొన్నారు. విజయవాడరూరల్ మండలం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత మంగళగిరి కవిత రూ.15వేలు విలువజేసే బాలసాహిత్యం పుస్తకాలను 'లెర్న్ అండ్ హెల్ప్ ' కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు అందించారు. శివ, ఉపాధ్యాయులు మనోజ, సీహెచ్.అరుణకుమారి, సర్పంచ్ సుజాత, విద్యాకమిటీ చైర్మన్ అంకమహాలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు..

–ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారతీయతను, ఐక్యతను చాటి చెబుదామని, మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగి ప్రపంచానికి దిశా నిర్దేశం చేద్దామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతమాత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం సామ్రాజ్యవాద సంకెళ్లు తెంపి జీవితాలను ధారపోసిన ఎందరో పోరాట యోధులందరినీ స్మరించుకుంటూ, భారత రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ దేశ సమైక్యత పరిఢవిల్లేలా అందరూ నడుచుకోవాలని ఆకాంక్షించారు.

మైలవరం: మైలవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించి నాయకులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ముత్యాల శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్నరాణిస్వామి జెండా ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జడ్జి షేక్ షిరీన్, ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, మైలవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గరికపాటి మంజుభార్గవి జండా ఆవిష్కరించారు. వెల్వడం, మైలవరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవాసాంధ్రులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి జాతీయ జండా ఆవిష్కరించారు. చంద్రాల గ్రామ పంచాయతీలో సర్పంచ్ జ్యోతి, మాజీ ఎంపీపీ గంగాధరరావు జెండా ఆవిష్కరించారు. పొందుగల గ్రామ పంచాయతీలో సర్పంచ్ జీ.కోటమ్మ జండా ఆవిష్కరించారు. బీజేపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం దృష్టిలో అందరూ సమానమే

నూజివీడు: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలోని గుర్రంగేటుపై జాతీయ పతాకాన్ని డీఎస్పీ అశోక్‌కుమార్ ఎగురవేశారు. సీఐలు ఎంవీవీఎస్‌ఎన్‌మూర్తి, ఆర్ అంకబాబు, ఎస్ఐలు జీ వెంకటేష్, తలారి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ శాగం రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో...

దేశంలోని ప్రజలందరికి రాజ్యాంగం సమాన అవకాశాలను కల్పించిందని 15వ అదనపు జిల్లా జడ్జి ఏ.నాగశైలజ పేర్కొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక కోర్టు భవనాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెద ఖాసిం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డీ దుర్గాకల్యాణి, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వీ వెంకటేశ్వరరావు, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీ సాయిరామ్, స్పెషల్ మెజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీకే విక్రమ్‌కుమార్, పలువురు సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



విస్సన్నపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద..



ముసునూరు ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలు



చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో..



రెడ్డిగూడెంలో వేడుకలు..



గంపలగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఉత్తమ సేవలకు పురస్కారాల ప్రదానం

విస్సన్నపేట: తహసీల్దార్ లక్ష్మీకి గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ డిల్లీరావు చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దార్‌గా ప్రసంసాపత్రాన్ని గురువారం అందుకున్నారు. తహసీల్దార్ కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న డీటీ మోతీయా, పీడీఎస్ డీటీ శివనాగరాజులకు ఉత్తమ సేవా పురష్కారాలకు ఎంపిక కావటంతో కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంసాపత్రాలను అందుకున్నారు.

గంపలగూడెం: జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి ఉత్తమ తహసీల్దారు పురస్కారం అందుకున్నారు. భూ రీసర్వే, భూశిస్తు వసూలు, నీటి తీరువ వసూలు, రెవెన్యూశాఖ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, వివిధ సర్టిఫికేట్ల మంజూరీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో అందజేయడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అయనకు ఉత్తమ అవార్డు ఎంపిక చేశారు.

చాట్రాయి: మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అవార్డులు పొందారు. బెస్ట్ వీఆర్వోలుగా నరశింహారావుపాలెం, పోలవరం వీఆర్వోలు కె.వినోద్ కుమార్, తేజ శేషకుమారి, బెస్ట్ సర్వేయర్‌గా మట్టా రాజారావు అవార్డులు పొందారు. వీఆర్వో వినోద్ కుమార్‌ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ విస్సంపల్లి ప్రశాంతి, ఉప సర్పంచ్ మండపాటి రఘుపతిరెడ్డి తదితరులు అభినందించి సన్మానం చేశారు.

వెల్వడం(మైలవరం): మండలం వెల్వడం గ్రామం రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులుగా పనిచేస్తున్న కే.సాయి శివరామకృష్ణ ఉత్తమ ఉద్యోగి అవార్డును జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు చేతులు మీదుగా గురువారం అందుకున్నారు. విత్తు నుంచి విక్రయం వరకు, ఉదయం నుంచి రాత్రి వరకు రైతుల సేవలో ఉండటంతో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. తనకు మద్దతుగా ఉన్న మండల వ్యవసాయాధికారి సంధ్యారాణి, ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, టెక్నికల్ ఏఓ వాసుదేవరావు, సహకరించిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

హైస్కూలులో షటిల్‌కోర్టు ప్రారంభం

పుట్రేల (విస్సన్నపేట): మండలంలోని పుట్రేల జిల్లాపరిషత్ హైస్కూల్ షటిల్ కోర్టును గురువారం ప్రారంభించారు. పూర్వ విద్యార్థి ప్రస్తుతం హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో కార్డియాలజీ వైద్యుడుగా పని చేస్తున్న రేగళ్ల ప్రసాదరెడ్డి షటిల్ కోర్టు ఏర్పాటుకు రూ.2 లక్షలు వితరణ ఇచ్చారు. ఆయన సోదరుడు నాగిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి కోర్టును ప్రారంభించారు. సర్పంచ్ కారుమంచి స్వాతి, బొల్లారెడ్డి సత్యనారాయణరెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డి, దోర్నాల దామోదరరెడ్డి, మారెమ్మ దేవస్థానం చైర్మన్ కోటగిరి సునీల్‌కుమార్, కొండా రాజు, జయకుమార్, పీడీ ఎం రమేష్ పాల్గొన్నారు.

సొసైటీ మాజీ అధ్యక్షుడు మృతి

విస్సన్నపేట: సొసైటీ మాజీ అధ్యక్షుడు రెడ్డి సూర్యనారాయణ (65)అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం పలువురు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఎంపీపీ దంపతులు పిల్లి మెర్సీవనజాక్షి, రాజేష్, వైస్‌ఎంపీపీ రెడ్డి వెంకటశ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరి, గొళ్ల గుర్నాధరావు, గొర్రె లాజరస్, జి రాంబాబు పరామర్శించినవారిలో ఉన్నారు.